తలకొలిగాఉందో" (ఏమి అభిమానము!)… …

……………………………………

౪

(రాత్రి! గదిలో నొకపక్క సిగరెట్టుముక్క చూచి) "ఇదేమిటే భ్రష్టుముండా! ఈసిగరెట్టు ముక్క యిక్కడికెలావచ్చింది! నాపరువు తీసేస్తున్నావు!"

"అదేమో యెవరికితెలుసునా! ఇంతవరకూ గది యేమూలఉందో నాకు తెలియదు! అది కటికి కర్రిముక్కో యేమిటో! ఎప్పుడూ ముసలివాళ్లకి మేముదొరికితే (యేడుస్తూ) యేవో అనమానా లేగదా! వాళ్లెంతమంచివారైనా! ఛీ! విూమొగం చూడకూడదు!"

"అబ్బే! యేకోలంటే అంతకోపమెందుకే!"

……………………………………

"ఏయ్! ఏయ్! లేవే! (అని తట్టును)"

"అబ్బా! యింతరాత్రివేళ యెందుకండీ లేపుతారు!"

"ఒక్కమారు లేవకూడదా! మరి—"

"ఏమిటీ! రామాలేదూ కృష్ణాలేదు! మళ్లా నాకు బుద్ధిచెప్తారు!"

"ఎందుకే అంతకోపం!"

"ఓహో! ఏంబాగుంది! పడుకోండి! పడుకోండి ఎవరైనావింటే నవ్వుతారు!"

ఏరోజుకారోజే అలాఅంటావు" (అని మంచం మీదకు పోవును) ……………………

అనుదినమూ యింతేనా !

# ఈ తప్పెవరిది:

పి. సత్యనారాయణ పట్నాయక్.

౧

ఆంధ్ర సోదర సోదరీమణులారా! మనదేశమందు కొంతమంది తమబాలికలను తగినవరునకీయక ధనమనే మహాపిశాచమునకు లోబడి ఏ, అరవదేండ్లనిండి రేపో, మాపో, పోయేముసలి పీనుగకిచ్చి పెండిండ్లు చేయుచున్నారు. అందు మూలముననే మనదేశంలో కొంతమంది వ్యభిచారిణు లగుటకు ముఖ్యకారణము.

ఇట్టివారిలో చేరిన మన మధుసూధనరావు గారొకరిని చెప్పవచ్చును. మధుసూధనరావు గారు, ఓమోస్తరు స్థితిపరుడు ఇతనికిద్దరు ఆడపిల్లలు గలరు పెద్దకుమార్తె పేరు లలితాంబ కడగొట్టుది సావిత్రి. రావుగారింటిలో అతని మేనల్లుడగు, కృష్ణారావు B. A. చదువుచున్నాడు. చాలాబుద్ధిమంతుడు. అందమునకు మన్మధునివంటివాడు. చిన్నప్పటినుండి కృష్ణారావు లలితకు ప్రైవేటుగా ఇంగ్లీషుచెప్పి తాను చదువుచున్న కాలేజీలో జాయిన్‌చేసాడు ఫస్టుఫారంలో. యిద్దరు శశిరేఖాభిమన్యులవలె ప్రేమతో ఉంటున్నారు. ఆసంవత్సరము కృష్ణారావు B. A. ప్యాసు అయినాడు. ఉద్యోగం కొరకు ట్రై చేస్తున్నాడు కృష్ణారావు

ఈవిధంగా గడిచాయి మూడుసంవత్సరాలు లలిత మూడవఫారం ప్యాసు అయినది. రావు

38

గారు స్కూలుకి వెళ్లడం మానిపించాడు లలితను. సంబంధాల కొరకు ప్రయత్నిస్తున్నాడుకాని లలితను కృష్ణారావు కిచ్చుట ఇష్టములేదు. ఏమందురా ! భూమిపుట్రి లేదనియు, చదువులీరోజుల్లో ఎందుకు పనికి రావడం లేదనిన్ని యమ్.ఎ., బి.ఎ. లు ప్యాసు అయినవాళ్లు ఉద్యోగాలు లేక మారని దమ్మిడీలులాగ తిరుగుచున్నారు వీధుల్లో అనియు, పెద్దపెద్ద చదువులు చదువుతున్నాం అనే గొప్పగాని మరేమియు లేదు, వాళ్లు పొట్టవాళ్లు పోషించుకోలేక ఉంటున్నారనియు, ఇటువంటి వెర్రిసందేహాలు మనసునందుంచుకొని కృష్ణారావుకు లలితనిచ్చుటకు ఇష్టములేక వైగా కైరి చేస్తున్నాడు మనరావుగారు. ధనమున్నవాడెటువంటి వాడికైన లలితను ఇచ్చి పెండ్లి చేయవలెననిఉంది రావుగారి మనస్సులో. ఇతని ప్రయత్న మంతా చూడగా ఏతొంభై ఏళ్లతొక్కకో ఇచ్చివివాహము చేస్తాడని తోస్తుంది. మన లలితకు ఈసంగతంతా తెలిసింది. లలిత చాలావిచారించింది. తాను చిన్నప్పటినుండి ఎవరిని గాఢంగా ప్రేమించిందో! ఎవరివల్ల నింతవరకు చదువుకున్నదో, అట్టివానిని విడవవలసిన కాలము వచ్చుచున్నదని చాలాచింతిల్లుచున్నది లలిత.........

౨

ఓరోజున నేను స్కూలుకు వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నాను. అంతలో రావుగారు వచ్చి ఒక శుభలేఖను నాచేతికిచ్చారు. ఆలేఖ చూచి డంగై పోయాను. ఏంచేతంటారా! ప్రతిరోజు కృష్ణారావు లలితయు ఎంతో ప్రేమతో స్కూలుకు వచ్చేవారు. ఎల్లప్పుడు ఇద్దరు జంటగా బయలుదేరేవారు ఎక్కడికైనా వెళ్లితే. అటువంటివారు విడిపోయారని విచారించి శుభలేఖవిప్పి చూచాను. చి॥ సౌ॥ లలితాంబను ......... చి॥ సోమనాథశర్మ కిచ్చి............ అని వుంది. సంగతంతా చూద్దామని వెళ్లాను రావుగారింటికి ఆవరుని వైపు చూచానండోయీ! ఆబొక్కిపండ్లు, ఆబొడ్డునున్న పొడుంకాయి, ఆచప్పిదవడలు అచ్చా 60 ఏండ్లు నిండిన యౌవన వంతుల్లా ఉన్నాడు. అతడు (శర్మ) చాలా స్త్రీపరుడని మన లలితను ఇచ్చాటు రావుగారు శర్మతాతకు. ఈసంబంధము లలిత, తల్లికిష్టములేదు; ఏంచేయగల దబల. చాలావిచారిస్తుంది లలిత ......

ఇట్లుండ కొంతకాలంనకు లలిత అత్తవారింటికి వెళ్లింది చాలాబలవంతంగా తదుపరి సుమాడునాలుగు నెలలు వినతరువాత ఈతాతగారు సొమ్మువసూలు చేయుటకై పొరుగూరు వెళ్లవలసొచ్చి తనముద్దుల భార్యతో జాగ్రత్తగా ఉండమని చెప్పివెళ్లాడు. ఆరోజున సినీమాకు తన స్నేహితురాండ్రతో వెళ్లింది లలిత. ఆరోజు నేప్రోగ్రాము "ప్రేమలేఖం" అనే హిందీటాకీ అందలినాయకీ నాయకులు ఏవిధంగా అన్యోన్య ప్రేమతో ఉన్నారో అంతా చూచింది లలిత— ఆటయిన తర్వాత ఇంటికి వచ్చేసారు.

శర్మగారి యింటిప్రక్కన లాడ్జిలో రంగారావు అనే విద్యార్థి యున్నాడు. అతడు up to-date ఫ్యాషన్లోని వాడు. ఈరంగారావు ప్రతిరోజు స్కూలుకి వెళ్లడము రావడము చూచేది లలిత. ఒకరోజున రంగారావు స్కూలునుండి వస్తుండగా వీధిలో నిలబడింది లలిత అతనివేపు చూస్తూ. రంగారావు చిటుక్కున ఆమెవైపుచూచి Wonder ఐపోయాడు ఆమెచిన్నెల చూచి రంగారావు ఒకచిన్నినవ్వు విసరేశాడు ఆమెవైపు. దానికి Reply వచ్చింది. ఒకరోజున శర్మతాతగారు ఏదోపనుండి కాకినాడ వెళ్లవలసి వచ్చి

వెళ్ళాను. ఇదేసమయమని లలిత ప్రేమ లేఖ వ్రాసింది రంగారావుకు, దొరికింది సమయమని Full White సూట్‌తో తయారై శాంతగృహములో లోపల ప్రవేశించాడు రంగారావు. ఆనందాబ్ధిలో మునిగి తేలుతున్నాడు రంగారావు. ఇంతలో వెళ్లవలసిన పనిలేదని శర్మగారి సేవకుడు స్టేషనుదగ్గరకురై చెప్పాడు తాతగారితో. బ్రతుకుజీవుడా అంటూ ఇంటికొచ్చేశాడు శర్మ. తలుపు బందు. అనుమానించాడు తాత "తలుపు తలుపు" అని దబదబ కొట్టారు శర్మగారు. అంతట అరగంటకు తలుపుతీసింది లలిత అతిసుకుతో. తలుపు తెరవగానే స్విజరుసిగరెట్టు కంపు ఈతాతగారి ముక్కుకు సత్యముగా కొట్టింది. అన్నం వడ్డించమని చెప్పాడు లలితను. వట్టిఅన్నము వడ్డించి మజ్జిగ దగ్గరపెట్టింది లలిత. శర్మగారు విస్తరిదగ్గరకూర్చొని "కూరచేయలేదా"న్నాడు" "తీరుబడిలేక చేయలేదంది" లలిత. ఇది సమయము కాదని ఊరుకున్నాడు.

ఒకరోజు అర్ధరాత్రివేళ తనభర్త ప్రక్కనుండి భీతిలేక రంగారావులాడ్జికి వెళ్లింది లలిత. జీల్ అయిపోయాడు రంగారావు లలితనుజూచి. మై డియ్యర్ లలితా! నీవంటి దివ్యమోహనమూర్తి—నీవంటి ప్రేమనిలయం—నాకా! లభించుట నా పూర్వజన్మ లాభమేసుమా—ఏదీ! తియ్యంటి ఒక ప్రేమముద్దని రంగారావు లలితను గాఢాలింగనముచేసుకొని తీయంటి చుంబనసుఖం అనుభవించాడు. ఊఁ:—ఉందూ! నీకు సమయా సమయాలు లేవుసుమా రంగారావ్. అంది లలిత. ఇటువంటివాటికి సమయా సమయాలేమిటి అన్నాడు రంగారావు. సుకుమారం నేర్చుకుందూ! రంగారావ్! అంది లలిత. ఇల్లాంటి మన్మథవిహారాలలో అనువుదొరకడం చూచుకోవడమే, కాని సుకుమారమోటుతత్వాలాలోచించుట అవకాశముండదు అన్నాడు రంగారావు. పక్కుననవ్వింది లలిత. ఇంతలో వెనకచప్పుడయింది. నెమ్మదిగా దొడ్డిదారినుండి వెళ్లిపోయింది లలిత. భర్త ఇంకనూ లేవలేదనుకొని తన అదృష్టము పొగడుకొంది లలిత. తనపయిటచెంగు బరువుగాఉంది ఏంచెప్మా అంటూ ఆమూటవిప్పింది ఆశ్చర్యంగా లలిత. ఏముంది! రంగారావు ప్రేమలేఖ.

ప్రియసీ !

మనము రాత్రిఅనుకొన్నంత చేయవలయును. నేను రెడీగా రోడ్డుమీదనుంటాను.—జాగ్రత్త

ఇట్లు నీప్రియుడు,
కె. ఆర్. రావు.

అనిఉంది. ఈఉత్తరం చదివింది లలిత. ఆలోచనలు పరుగెత్తుతున్నవి కేరంబోర్డు Idia లాగ. ఇంతలో చీకటిపడింది. భర్త కన్నుంబెట్టించె మహాప్రేమగాఉన్నట్లు. ఆకోజన జిల్లైపోయాను తాత భోజనంటంటూ. మజ్జిగవడ్డించి, వస్తానుండ దనిచెప్పి బయట రెడీగాఉన్న కారుమీద ఉడాయించింది. శర్మగారి భోజనమయింది పిలచాడు భార్యను. ఇంకెక్కడిభార్య అప్పుడే మదరాసుచేరుకొందని తెలియదా తాతకు.

3

కృష్ణారావు కొంతకాలమువరకు లలితను మరువలేదు. ఆఖరుకు తనస్నేహితుల ప్రోద్బలముచే చక్కని విద్యావతిగు మోహినను ఆమెను వివాహమాడెను. భార్యాభర్తలు సుఖముగా మదరాసులో కాలము గడుపుచున్నారు. అతికష్టం మీద కృష్ణారావు ఒకపెద్ద ఉద్యోగం సంపాదించి ధనికుడై హాయిగా కాలముగడుపుచున్నాడు. ఒకఆదివారంనాడు మేడపై భాగమందు కూర్చొని ఈమధ్యన క్రొత్తగా అతి చిత్రాలతోవచ్చిన

"నెరజాణ"నే మాసపత్రికను చదువుచున్నాడు. ఇంతలో క్రిందిభాగము కొకబిక్షుకురాలు వచ్చింది. ఆమెవయస్సు సుమారు 30 సంవత్సరాలుకాని చాలఏండ్లు ముదుసలివలె ఉంది. నడచుటకైన ఓపికలేదు పాపము నోట మాట్లాడుటకైన శక్తి లేదు. "అమ్మా! రెండుమూడు దినములనుండి తిండిలేదు ఒకకాని ధర్మముచేయుమ్మా! నీకుపుణ్యముంటాద"ని దీనముగా ఆ అరుగుమీదున్న ఒక బాలికను అడిగింది బిక్షుకురాలు. ఆదీనాలాపం విన్నాడు కృష్ణారావు. చరచర క్రిందకు వచ్చి తనదగ్గరవున్న ఒకరూపాయి ఆబిక్షుకురాలిచేతిలో వేయుచుండగా రెండు పుట్టుమచ్చలామెచేతి మణికట్టుమీద కనబడినవి. వెంటనే అతడు కళ్లనుండి అస్రుధారలు కారాయి. ఇంతలో భార్యయగు మోహినీ వచ్చి 'నాథా! ఎందుకు విచారిస్తా" రంది. ఈబిక్షుకురాలేనే చిన్నతనాన వరించిన లలిత" న్నాడు కృష్ణారావు. ఈమాట వినగానే బిక్షుకురాలు కెవ్వమని క్రిందబడి మూర్ఛపోయింది. తక్షణం తాను ఆబిక్షుకురాలను లోపలకు తీసుకొనిపోయి స్నానంచేయించి శుభ్రవస్త్రాలు ధరింపచేసి, భోజనానంతరం హాలులోకి పిలిచాడు కృష్ణారావు. మిగులలజ్జతో వచ్చి నిలబడింది లలిత "లలితా! మన ప్రేమనే లతను మధ్యకు త్రెంపిన మీజనకుడే ధనము కొరకాశించి నీయౌవ్వనం పాడుచేశాడు. నీస్థితికి మిగులజాలిపడు చున్నాను. కాని ఇది నీతప్పు కాదు. ఇదంతయు నీజనకునిదే. ఇప్పుడు నీకు ఆపరమేశ్వర పాదారవింద సేవయే పరమావధి" అన్నాడు కృష్ణారావు.

మీరికముందు తమబాలికలను సరియైనదారిలోకి పెదరని నమ్ముచున్నాను. చదువుకున్న వారెన్నటికి చెడిపోరు. ఏదోవిధంగా ధనకీర్తులార్జింపగలరు. ఇకనాకు సెలవ్.

(స్వకల్పితం)

---

# తప్పా? ఒప్పా?

జనస్వామి కోదండరామశాస్త్రి, బి. ఏ.

ఈనా దుఃఖమయజీవితము విని నాతోగూడ మీరూవిచారిస్తారు. మీతో చెప్పుకుంటే కొంత బాధ తగ్గుతుందిగదా అని నెరజాణ పత్రిక కార్యాలయానికి పంపుతున్నాను.

మాస్వగ్రామం తెనాలిదగ్గర వొకపల్లెటూరు. నేను బ్రాహ్మణుల పిల్లను. సనాతన ధర్మప్రకారము నాకు తొమ్మిదవయేట నామేనత్త కుమారునికిచ్చి వివాహం జేసారు. అతడు గుంటూరులో బి. ఏ. చదువుతూ వుండేవాడు. వివాహమైన కొన్నిదినములకే శ్రావణమాసమొచ్చినది. ఆదినమున మామామగారు శ్రావణపట్టి తెచ్చారనియు, తలంటి పోసెదననియూ, పాఠశాలకు వెళ్ల వద్దనియు, చెప్పింది మాతల్లి. నేనారోజున అభ్యంగస్నానము జేసి నాకున్న సొమ్ములన్నియు పెట్టుకుని, సిల్కుపరికిన్ని కట్టుకుని, చెంకీకుట్టబడిన జాకెటుతొడుక్కొని వీధివాకిలియందు నుంచున్నా. ఒకవ్యక్తి సైకిలుమీదఎక్కి త్రొక్కుచు మాయింటిముందు అతాత్తుగాదిగి తన కోటుజే